సాక్షి అనంతపురం

శనివారం । 27 । ఏప్రిల్ । 2024



చీనీ టన్ను రూ.33 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.33 వేలు పలికాయి.



నిర్భయంగా ఓటు వేసేలా..

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. 8లో

గరిష్టం/కనిష్టం
43.4°/23.3°

అనంతపురం జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంది. నైరుతి దిశగా గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.

న్యూస్‌రీల్

చకచకా హెలిప్యాడ్ పనులు



హెలిప్యాడ్ నిర్మాణానికి జరుగుతున్న పనులు

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 28న తాడిపత్రి పర్యటన సందర్భంగా అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బైపాస్ రహదారి పక్కన ఉన్న కేజీబీవీ సమీపంలో హెలిప్యాడ్ సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పనులను పరిశీలించారు. మధ్యాహ్నం ఎస్పీ అమిత్ బర్దర్ పనులు ప రిశీలించారు.

నేడు పాలిసెట్



అనంతపురం: పాలిసెట్–2024 శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ సి. జయచంద్రా రెడ్డి తెలిపారు. 4,648 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 10 కేంద్రాలు అనంతపురంలో, మూడు కేంద్రాలు కళ్యాణదుర్గంలో, 7 తాడిపత్రిలో, నాలుగు కేంద్రాలు గుంతకల్లులో ఏర్పాటు చేశామన్నారు. కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ, ఎస్ఎస్‌బీఎన్, కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల, రైపర్‌లో రెండు కేంద్రాలు, పీవీకేకే కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కళ్యాణదుర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (బోరంపల్లి), జ్ఞాన భారతి జూనియర్ కళాశాల, శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందన్నారు. తాడిపత్రిలో సీవీ రామన్, జేసీఎన్ఆర్ఎం, నారాయణ కాన్సెప్ట్, శ్రీ వాణి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, శ్రీ సాయి విజేత హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల. గుంతకల్లులో డాక్టర్ సరోజినీ నాయుడు మున్సిపల్ బాలికల హైస్కూల్, డాక్టర్ ఎస్ఆర్‌కే మునిసిపల్ బాలుర హైస్కూల్, కేసీ నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుంది. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్, హెచ్‌బీ పెన్సిల్, బాల్ పాయింట్ పెన్ (బ్లూ, బ్లాక్) తీసుకుని రావాలన్నారు.

28న 'ఏపీ సెట్'

అనంతపురం: అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అర్హత, పీహెచ్‌డీ కోర్సుల్లో అడ్మిషన్లకు ఏపీ సెట్‌ను ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు 'సెట్' రీజినల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. వెంకట రమణ తెలిపారు. అనంతపురంలో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎస్కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల, అనంతలక్ష్మీ, జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, కేఎస్ఎన్ బాలికల కళాశాల, ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహిస్తామన్నారు. 3,045 మంది పరీక్ష రాస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు గంట ముందే హాజరుకావాలన్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. ప్రతి అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు తీసుకురావాలి. ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు తీసుకురావాలి.

హత్యాయత్నం కేసులో ముద్దాయికి ఏడాది జైలు




గుంతకల్లు: హత్యాయత్నం కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ గుత్తి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఎం.కాశీవిశ్వనాథ ఆచారి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ మేరకు గుంతకల్లు రెండో పట్టణ సీఐ గణేష్ వెల్లడించారు. పాత గుంతకల్లుకు చెందిన బోయ హేమలత 2018, డిసెంబర్ 15న వేకువజాము 4.30 గంటలకు కూలి పనులకు వెళ్తుండగా సోఫియా స్ట్రీట్‌కు చెందిన బాబా ఫకృద్దీన్ కత్తితో దాడి చేశాడు. ఆమె ముఖంపై, గొంతుపై పొడిచాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పక్కా ఆధారాలతో న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో వాదనలు పూర్తయి నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

అవమానాలు.. అణచివేతలు!

అన్నదాతలను ముప్పతిప్పలు పెట్టిన చంద్రబాబు

సొంత మామకు వెన్నుపోటు పొడిచి 1995లో అడ్డదారిలో అధికారం చేజిక్కించుకుని 2003 వరకు తొమ్మిదేళ్లు పాలించిన నారా చంద్రబాబునాయుడు తన జమానాలో రైతులను రాచి రంపాన పెట్టారు. అప్పట్లో వర్షాలు లేక పంటలు పండక పెట్టుబడులు కూడా దక్కకుండా పోయాయి. కరువు పరిస్థితుల నడుమ పొట్ట నింపుకోవడం కష్టమైంది. రైతులు, కూలీలు, పేద వర్గాలు వలసలతో దుర్భర జీవితం గడుపుతున్న సందర్భం అది. అలాంటి సమయంలో ప్రభుత్వం తరపున భరోసా కల్పించాల్సిన చంద్రబాబు మరింత నరకయాతనకు గురి చేశారు. కరెంటు బిల్లులు కట్టలేదంటూ ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగించిన వాస్తవాలను రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు.



- ఉచిత విద్యుత్‌ను కోరిన రైతులను అవహేళన
- కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలంటూ అపహాస్యం
- కరెంటు బిల్లులు కట్టలేదని అన్నదాతలకు వేధింపులు
- బలవంతంగా మోటార్లు, స్టార్టర్లు లాక్కెళ్లి 14,156 మందిపై కేసులు
- అవమానం భరించలేక బలవన్మరణానికి పాల్పడిన 26 మంది రైతులు
- ఆ పీడకలలను మర్చిపోలేకపోతున్న జిల్లా రైతాంగం

అనంతపురం అగ్రికల్చర్: దేశానికి వెన్నెముకలా పట్టెడన్నం పెట్టే రైతన్న సంక్షేమాన్ని గాలికొదిలేసిన అప్పటి చంద్రబాబు సర్కారు పూర్తిగా అణచివేత ధోరణి అవలంబించింది. రైతులు, వ్యవసాయాన్ని చులకనగా చూసిన చంద్రబాబు ప్రభుత్వంలో రాయితీలు, ప్రోత్సాహకాలు లేకపోవడంతో రైతుల స్థితిగతులు ఘోరంగా తయారయ్యాయి. అన్నదాతల ఇంట అప్పులు, ఆక్రందనలు మిన్నంటాయి. పీకల్లోతు కష్టాల్లో మునిగిన సమయంలో కరెంటు చార్జీలను ఇష్టారాజ్యంగా పెంచేసి రైతును చావుకు దగ్గరగా తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. విద్యుత్ చార్జీలపై 2000 ఆగస్టు 28న ఛలో అసెంబ్లీ నిరసన కార్యక్రమానికి వెళ్లిన రైతులను గుర్రాలతో తొక్కించి కాల్పులు జరిపించి చరిత్ర హీనుడైన చంద్రబాబు జిల్లాలో కూడా కరెంటు బిల్లులు నెలనెలా కట్టాల్సిందేనని ఉక్కు పాదం మోపారు. బిల్లులు కట్టని రైతులపై పోలీసులను ఉసిగొల్పారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా పోలీసులు, అధికారులను బోరు బావుల దగ్గరకు పంపి మోటార్లు బలవంతంగా తీసుకెళ్లేలా కఠిన చర్యలకు దిగారు. వరుస కరువులతో చేతిలో చిల్లిగవ్వ లేని సమయంలో బిల్లులు కట్టాలని నియంతృత్వ చర్యలకు పాల్పడ్డారు. కరెంటు తీగలను తెంపడం, స్టార్టరు పెట్టెలు ఎత్తుకెళ్లి కరెంటు ఆఫీసులు, పోలీసు స్టేషన్లలో పెట్టుకున్నారు. ఏమిటీ దురాగతం అని ప్రతిఘటించిన రైతులపై దాడి చేయడమే కాకుండా జైల్లో పెట్టించిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుంది. కరెంటు బిల్లులు కట్టని 14,156 మంది రైతులపై కేసులు నమోదు చేసిన చరిత్ర చంద్రబాబుదే అనేది జగమెరిగిన సత్యం. 'కరెంటు' అవమానం భరించలేక అప్పట్లో 26 మంది రైతన్నలు అర్ధంతరంగా తనవులు చాలించారు. మరోపక్క వర్షాలు లేక అప్పట్లో ఉన్న 1.35 లక్షల బోరుబావుల్లో నీళ్లు రాక 50 వేల దాకా బోర్లు నిలువునా ఎండిపోయాయి. అయినా బిల్లులు కట్టాలని రైతులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. బోరులేదు, మోటారు లేదు.. కేవలం కరెంటు సర్వీసు ఉన్న పాపానికి బిల్లులు చెల్లించాల్సిందేనని రాత్రింబవళ్లు ఒత్తిడి చేయడంతో విధిలేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

నేనున్నా అంటూ వైఎస్సార్ భరోసా..

అలాంటి కష్టకాలంలో ఉన్న రైతులకు దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశాకిరణమయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన పాపాలకు ప్రజలు, రైతులు సరైన గుణపాఠం చెప్పి వైఎస్ రాజశేఖర రెడ్డికి పట్టం కట్టారు. తొమ్మిదేళ్లు భరించలేని కష్టాలు అనుభవించిన రైతులు 2004లో ఊపిరిపీల్చుకున్నారు. రైతు పక్షపాతిగా అధికారం చేపట్టిన మొదటి రోజే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రూ.1,295 కోట్ల కరెంటు బిల్లులన్నీ మాఫీ చేస్తూ తొలిఫైలుపై సంతకం చేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నేనున్నా... అంటూ రైతుల్లో భరోసా నింపారు. అనంతపురం జిల్లాకు సంబంధించి రైతులకు చెందిన విద్యుత్ బిల్లులు రూ.70.65 కోట్లు మాఫీ అయ్యాయి. అలాగే ఉచిత విద్యుత్ అందించి రైతుల్లో సంతోషం నింపారు. అంతటితో ఆగకుండా రాయితీలు,ప్రోత్సాహకాలు కల్పించి వ్యవసాయ రంగాన్ని, రైతులను అన్ని విధాలుగా గట్టెక్కించారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అంటూ ఆచరణాత్మకంగా రుజువు చేసిన ఘనత వైఎస్‌కే దక్కుతుంది. ఉచిత విద్యుత్ అంటే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలి అంటూ హేళన చేసిన చంద్రబాబుకు కనువిప్పు కలిగించారు. ఆ తర్వాత 2014–19 మధ్య మరో ఐదేళ్లు చంద్రబాబు రాష్ట్రాన్ని పాలించిన సమయంలో కూడా ప్రకృతి కరుణ, పాలకుల తోడు లేక వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది. 2019లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిసీఎంగాబాధ్యతలుచేపట్టినతర్వాతతండ్రి చూపిన బాటలో నడుస్తూ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసి ప్రోత్సహిస్తుండటంతో వ్యవసాయం పండుగలా మారింది.

పంట ఎండిపోతోందన్నా వినలేదు



చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వ్యవసాయ బోర్లకు ప్రతి నెలా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వచ్చేది. అప్పట్లో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు అష్టకష్టాలు పడ్డా. ఒక సారి విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. ఉన్న పళంగా విద్యుత్ అధికారులు పొలంపై పడి స్టార్టర్ బాక్స్, సర్వీస్ వైరు తీసుకెళ్లిపోయారు. పొలంలో మొక్కజొన్న పంట ఎండిపోతోందన్నా వినలేదు. ఐదు రోజుల తర్వాత కొంత మొత్తం కట్టించుకుని ఇచ్చినా.. అప్పటికే పంట తుడిచి పెట్టుకుపోయింది. రూ.లక్షల్లో నష్టం మూట కట్టుకోవాల్సి వచ్చింది.

– నారాయణరెడ్డి, రైతు, బీటీపీ, గుమ్మఘట్ట మండలం

బాబు కర్కశత్వం మరువలేం



చంద్రబాబు పాలనలో విద్యుత్ బకాయిలు రైతులకు గుదిబండలా మారాయి. బకాయిలు చెల్లించేందుకు రైతులు ఎన్నో కష్టాలు పడాల్సి వచ్చింది. కేవలం రూ.2 వేల బకాయికే పొలం వద్దకు అధికారులు వచ్చి స్టార్టర్ బాక్సు, సర్వీసు వైరు తీసుకెళ్లారు. మరుసటి దినం డబ్బు చెల్లించి రసీదు చూపితేగాని తిరిగి ఇవ్వలేదు. రైతులపై చూపిన ఆ కర్కశత్వం నేటికీ మరచిపోలేకపోతున్నాం. వైఎస్సార్ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్యుత్ అమల్లోకి తీసుకొచ్చి రైతుల కష్టాలు శాశ్వతంగా తీర్చారు. – గిరిరెడ్డి, రైతు, బీటీపీ, గుమ్మఘట్ట మండలం

అధికారులంటేనే భయపడేవాళ్లం



వ్యవసాయ బోర్లకు విద్యుత్ బకాయిలు చెల్లించాలంటే టీడీపీ హయాంలో ఎంతో ఇబ్బంది పడ్డాం. ఆ సమయంలో విద్యుత్ అధికారులు కనిపిస్తే చాలు భయంతో వణికిపోయే పరిస్థితి. ఎవరి స్టార్టర్ తొలగిస్తారోనన్న భయం వేసేది. చాలా మంది రైతులు అవమానంగా భావించేవారు. వైఎస్సార్ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్యుత్ ఇచ్చి ఆదుకున్నారు.

– శ్రీరామిరెడ్డి, రైతు, కే కొత్తపల్లి, కణేకల్లు మండలం

నిఘా కట్టుదిట్టం

- 83 ఫ్లయింగ్ స్క్వాడ్‌ల నియామకం
- ప్రతి బృందానికీ సీసీ కెమెరా అమర్చిన వాహనం
- కదలికలు గుర్తించేందుకు వాహనాలకు జీపీఎస్
- నేరుగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం



సీసీ కెమెరా అమర్చిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (ఎఫ్ఎస్‌టీ) వాహనం

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ క్రమంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, మద్యం, నగదు అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసింది. జిల్లావ్యాప్తంగా 83 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను (ఎఫ్ఎస్‌టీ) నియమించారు. ఈ బృందాల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈదఫా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ప్రతి ఎఫ్ఎస్‌టీకి సీసీ కెమెరా అమర్చిన వాహనం కేటాయించారు. వాహనం కదలికలు గుర్తించేందుకు వాటికి జీపీఎస్ అమర్చారు. జీపీఎస్ విధానాన్ని, సీసీ కెమెరాను నేరుగా కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ఎఫ్ఎస్‌టీ విధుల నిర్వహణపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ప్రత్యేక దృష్టిసారించారు. సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన సూచనలు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

సీసీసీకి అనుసంధానం

ఎఫ్ఎస్‌టీ అధికారులు తమకు కేటాయించిన ప్రదేశంలో విస్తృతంగా పర్యటిస్తూ ఉంటారు. ఎక్కడైనా ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినా, గొడవలు జరిగినా, నగదు, మద్యం అక్రమ రవాణా జరుగుతున్నా, ఎఫ్ఎస్‌టీ వాహనానికి అమర్చిన కెమెరాలో వాయిస్‌తో సహా దృశ్యాలు రికార్డవుతాయి. డీసీసీసీ అనుసంధానించిన కారణంగా ఇక్కడి మానిటర్‌లో కనిపిస్తాయి. ఇక వాహనానికి జీపీఎస్ అమర్చిన కారణంగా వాహనం ఉండే ప్రదేశం (లొకేషన్) తెలుస్తుంది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై విషయాన్ని ఆ ప్రాంత అధికారికి, నియోజకవర్గ ఆర్‌ఓకు చేరవేస్తారు. అధికారులు వెనువెంటనే రంగంలోకి దిగి చర్యలు చేపడతారు.

నగదు, మద్యం సీజ్

ఎఫ్ఎస్‌టీ అధికారులు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, పోలీసు బృందాలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న డబ్బును, అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని సీజ్ చేస్తున్నారు. ఇలా ఇప్పటి వరకు బృందాలు రూ.3,15,21,878 నగదు పట్టుకున్నాయి. ఇక ఎలెక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ ద్వారా రూ.22,60,288 విలువ చేసే 10,269 లీటర్ల మద్యం సీజ్ చేశారు.

ఎఫ్ఎస్‌టీ వాహనాలు ఇలా

నియోజకవర్గం	ఎఫ్ఎస్‌టీలు
జిల్లాస్థాయి	5
రాయదుర్గం	9
ఉరవకొండ	15
గుంతకల్లు	6
తాడిపత్రి	9
శింగనమల	9
అనంతపురం	9
కళ్యాణదుర్గం	9
రాప్తాడు	9
మొత్తం	83

ప్రజల్లో చిచ్చు పెట్టడం మానుకోండి

- అబద్ధాలతో ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకుంటారు
- జేసీ కుటుంబంపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫైర్



తాడిపత్రి రూరల్: తమ స్వలాభం కోసం ప్రజల నడుమ జేసీ కుటుంబసభ్యులు చిచ్చు పెడుతున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. నోటికొచ్చిన అబద్ధాలతో ప్రజలను జేసీ ప్రభాకర్‌రెడ్డి మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేసీ అంటే ఒక దగా, ఒక మోసమన్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు అబద్ధాలతో కాలం గడుపుతున్నాడన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజలను మభ్య పెట్టి గెలిచాడన్నారు. ఏడాదికి ఒక కులానికి గానీ, మతానికి గానీ సంబంధించిన వ్యక్తిని చైర్మన్‌ను చేస్తానని నమ్మబలికి.. మూడేళ్లు గడిచినా తానే అట్టిపెట్టుకున్నాడని దుయ్యబట్టారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ అప్పుల మయం చేశాడన్నారు. తాము అభివృద్ధి పనులు చేస్తుంటే ఆటంకాలు సృష్టిస్తున్నాడన్నారు. అప్పుడప్పుడు తాడిపత్రిలో తళుక్కున మెరిసే పవన్ కుమార్‌రెడ్డి నేడు యువకులను మోసం చేస్తున్నాడన్నారు. దొంగ ఓట్లు వేయాలంటూ యువత జీవితాలను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇంటి వద్దకు యువకులను పిలిచి పోలింగ్ రోజున దౌర్జన్యాలకు దిగాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ఓటమి తప్పదని తెలియడంతోనే కుయుక్తులు పన్నుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకూ మున్సిపాలిటీలో చైర్మన్‌గా ఉన్న వెంకటలక్ష్మిని కీలుబొమ్మగా మార్చి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో అప్పులపాలైన ఆమె, భర్తతో కలిసి పట్టణం విడిచి పోయారన్నారు. వారిని నమ్ముకుంటే ఎవరికైనా అదే గతి పడుతుందన్నారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా త్వరలో తెలుసుకుంటారన్నారు. తాడిపత్రి ప్రజలే మళ్లీ జేసీ కుటుంబానికి గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

సీఎం సభ జయప్రదం చేయండి

తాడిపత్రి పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఈ నెల 28న జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి పిలుపునిచ్చారు.

సజావుగా నామినేషన్ల పరిశీలన

- 'పార్లమెంట్'కు 25 మంది అభ్యర్థుల నామినేషన్ల ఆమోదం
- 'అసెంబ్లీ'కి 136 మంది నామినేషన్ల ఆమోదం

అసెంబ్లీ అభ్యర్థుల వివరాలు ఇలా

నియోజకవర్గం	అభ్యర్థులు	ఆమోదం	తిరస్కరణ
రాయదుర్గం	17	14	3
ఉరవకొండ	16	11	5
గుంతకల్లు	20	17	3
తాడిపత్రి	28	26	2
శింగనమల	22	16	6
అనంతపురం	28	21	7
కళ్యాణదుర్గం	17	16	1
రాప్తాడు	26	15	11
మొత్తం	174	136	38

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల స్థానాల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాల పరిశీలన ప్రక్రియ శుక్రవారం సజావుగా సాగింది. ప్రధాన పార్టీల అభ్యర్థులందరి నామినేషన్లు ఆమోదం పొందాయి. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల పత్రాల పరిశీలన ప్రక్రియను కలెక్టర్, రిటర్నింగ్ అధికారి వి.వినోద్ కుమార్ తన చాంబర్‌లో నిర్వహించారు. ప్రక్రియ తీరును అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు అజయ్‌నాథ్ ఝు పరిశీలించారు. అసెంబ్లీ నియోజకవర్గం స్థానాలకు సంబంధించి నామినేషన్ల పత్రాల పరిశీలన ప్రక్రియను ఆయా నియోజకవర్గాల ఆర్‌ఓలు తమ కార్యాలయాల్లో నిర్వహించారు. అనంతపురం



నామినేషన్ పత్రాలు పరిశీలిస్తున్న పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.వినోద్‌కుమార్, చిత్రంలో ఎన్నికల పరిశీలకులు అజయ్‌నాథ్ ఝు

పార్లమెంట్ స్థానానికి 25 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా 21 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, టీడీపీ అభ్యర్థి జి.లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున నామినేషన్లతో పాటు ఇతర పార్టీలకు చెందిన 10 మంది అభ్యర్థుల, ఎనిమిది మంది స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు.

- జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 174 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పరిశీలన అనంతరం 136 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు. వివిధ కారణాలతో 38 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

ఉపసంహరణకు 29 వరకూ అవకాశం

ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29వ తేదీ వరకు గడువు ఉంది. ఉపసంహరణ గడువు అనంతరం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు.

ఆప్యాయత పంచుతూ.. ఆదరించమంటూ

ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. అన్ని వర్గాల వారిని కలుస్తూ సాదకబాధలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు వారికి ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రాప్తాడు మండలం యర్రగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి



పుట్లూరు మండలం సంజీవపురంలో వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

ప్రతి సం॥ అత్యధిక Pass Percentage సాధిస్తున్న సంస్థ.
10th/ఇంటర్ ఫెయిల్
ఇంప్రూవ్‌మెంట్
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421 హాస్టల్ కలదు

నిర్భయంగా ఓటు వేయండి

- 8 వేల మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు
- రంగంలోకి కేంద్ర బలగాలు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- రౌడీషీటర్లకు కొనసాగుతున్న కౌన్సెలింగ్
- పోలింగ్ రోజు ఘర్షణలు జరగకుండా ప్రత్యేక చర్యలు
- రీ-పోలింగ్‌కు తావు లేని ఎన్నికలే లక్ష్యం : డీఐజీ అమ్మిరెడ్డి



సమస్యాత్మక గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న బీఎస్‌ఎఫ్ బలగాలు (ఫైల్)

అనంతపురం: నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో దాదాపు 8 వేల మంది బీఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్‌పీ తదితర బలగాలతో బందోబస్తుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిరంతర పర్యవేక్షణతో పాటు ఎప్పటికప్పుడు అప్రమత్తమవుతూ పక్కా ప్రణాళికతో భద్రతా చర్యలు పటిష్టం చేస్తున్నారు.

345 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులతో పాటు ఇప్పటికే పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై నిఘా కొనసాగిస్తూనే రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ ఎక్కడికక్కడ బైండోవర్ చేస్తున్నారు. సమస్య ఉత్పన్నమవుతుందని అనుమానం ఉన్న గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్, సెర్చ్ ఆపరేషన్, ఇతర తనిఖీలు చేపడుతున్నారు. జిల్లాలో ఇప్పటికే 345 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ప్రధానంగా ఫ్యాక్షన్, ముఠా కక్షలు, వర్గ కక్షలు ఉన్న గ్రామాలను నాలుగు కేటగిరీలుగా విభజించి అందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అంతే కాక గొడవల వల్ల జరిగే నష్టాలను విద్యావంతులతో పాటు గ్రామస్తులకూ వివరిస్తూ చైతన్యపరుస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో గ్రామ సభలు నిర్వహించి హింసా ప్రవృత్తి నుంచి బయటపడాలని అవగాహన కల్పిస్తున్నారు.

పోలీసుల్లో ఆత్మస్థైర్యం నింపేలా

జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ప్రధానంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా ఈ శిక్షణ కొనసాగింది. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. హోంగార్డు మొదలు డీఎస్పీ స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ ఈ శిక్షణలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. ఏదైనా సమస్య తలెత్తితే అక్కడికక్కడే 10 నిమిషాల్లోపు చేరుకునేలా ప్రత్యేక పోలీసు బృందాలను సిద్ధం చేశారు. సెల్ సిగ్నల్ లేని ప్రాంతాల్లో వైర్‌లెస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

అతిక్రమిస్తే పీడీ యాక్ట్

మద్యం అక్రమార్కులపై ఉక్కుపాదం మోపేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)అధికారులు చర్యలు తీసుకున్నారు. దాడుల్లో పట్టుబడిన తీరు మార్చుకోని వారికి గట్టిగా గుణపాఠం చెప్పారు. ఇందులో భాగంగానే గతంలో 9 మందిపై ప్రివెంటీవ్ డిటెన్షన్ (పీడీ) చట్టాన్ని ప్రయోగించారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మద్యం, సారా కట్టడికి సెబ్ విశేష కృషి చేస్తోంది. ఎన్నికల వేళ నిబంధనలు అతిక్రమిస్తే పీడీ యాక్ట్ ప్రయోగించడానికి వెనుకాడేది లేదని పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నాం. సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలకు భరోసా కల్పించేందుకు కేంద్ర బలగాలతో కవాతు చేపట్టాం. గొడవలకు దిగితే జరిగే అనర్థాలపై గ్రామ సభల ద్వారా ప్రజలను చైతన్య పరిచాం. పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాం. రీ-పోలింగ్‌కు తావులేని ఎన్నికలే మా లక్ష్యం.

– ఆర్.ఎస్.అమ్మిరెడ్డి, డీఐజీ

క్లుప్తంగా

కమాండ్ కంట్రోల్ గదిని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



స్ట్రాంగ్ రూంల రికార్డును పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ అజయ్‌నాథ్ ఝా, (పక్కన) ఆర్‌ఓ కేతన్‌గార్గ్

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను శుక్రవారం ఉదయం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అజయ్‌నాథ్ ఝా పరిశీలించారు. అంతకు ముందు రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌తో సమావేశమై నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అంశాన్ని ఆరా తీశారు.

రూ.లక్ష నగదు స్వాధీనం



నగదును చూపుతున్న సీఐ సుబ్రహ్మణ్యం

ధర్మవరం అర్బన్: బిల్లులు లేకుండా తీసుకెళ్తున్న రూ.లక్ష నగదును ఓ వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్నామని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణంలోని ఎర్రగుంట వై జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లికి చెందిన నల్లపరెడ్డి వద్ద ఎలాంటి ఆధారాలు, బిల్లులు లేకుండా రూ.లక్ష నగదు లభించింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రూ.50 వేలకు పైగా డబ్బులుంటే స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టణంలో ఎవరైనా ఓటర్లకు డబ్బులు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే 94407 96831 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. తనిఖీల్లో ఎస్‌ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ ఓబుల నరసింహులు, కానిస్టేబుల్ కాటమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా



కళ్యాణదుర్గం రూరల్: ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో 10 మంది ప్రయాణికులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... రాయదుర్గం నుంచి 50 మంది ప్రయాణికులతో శుక్రవారం ఉదయం కళ్యాణదుర్గానికి బయలుదేరిన ఆర్టీసీ మల్లికార్జున పల్లి గేట్ వద్దకు చేరుకోగానే రోడ్డుకు అడ్డంగా వచ్చిన దున్నపోతును తప్పించే ప్రయత్నంలో బస్సు అదుపు తప్పి కల్వర్ట్ గోడకు ఢీకొని బోల్తాపడింది. ప్రమాదంలో 10 మంది స్వల్పంగా గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

మాదిగల ద్రోహి మందకృష్ణ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు

అనంతపురం టవర్‌క్లాక్: కులాన్ని అడ్డుపెట్టుకుని ఎదిగిన మందకృష్ణ మాదిగ... చివరకు సొంత సామాజిక వర్గానికే అన్యాయం చేస్తూ మాదిగల ద్రోహిగా మారరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు విమర్శించారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలకు మోసం చేసిన చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న మంద కృష్ణ వెంట మాదిగలు లేరనే విషయాన్ని గుర్తించాలన్నారు. మాదిగల అభివృద్ధికి దోహదపడింది సీఎం వైఎస్ జగన్ ఒక్కరేనన్నారు. ఆయనకే తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మతతత్వ పార్టీలకు మద్దతు తెలుపుతున్న మందకృష్ణ మాయలో ఎవరూ చిక్కుకోరాదన్నారు. 2014 ఎన్నికల సమయంలో వస్తున్న మీకోసం అంటూ యాత్ర చేపట్టిన చంద్రబాబు... మాదిగల సమస్యలు పరిష్కరించి మాదిగలలో పెద్ద మాదిగనవుతానని పేర్కొన్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణ అంశాన్ని తుంగలో తొక్కారని మండిపడ్డారు. కురుక్షేత్ర సభకు హాజరైన దళిత నాయకులపై అక్రమంగా కేసులు బనాయించిన నీచమైన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఈ కేసులను నిస్వార్థంగా సీఎం వైఎస్ జగన్ తొలగించి, మాదిగలకు అన్ని విధాలుగా అండగా నిలిచారన్నారు. సమావేశంలో చిరంజీవి, సుదర్శన్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా



విలేకర్లతో మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

పుట్లూరు: జిల్లాలో ఈ సారి కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేయనున్నారని, ఈ క్రమంలో శింగనమల నియోజకవర్గ అభ్యర్థి వీరాంజనేయులు గెలుపును అడ్డుకోవడం ఎవరి తరం కాదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. పుట్లూరు మండలం కడవకల్లులో శుక్రవారం ఆయన వీరాంజనేయులు తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన ఓ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సీఎం వైఎస్ జగనన్న... సామాజిక న్యాయం కల్పించడంలో మరో మెట్టు ఎదిగారన్నారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వీరాంజనేయులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలంటూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. జనరల్ కోటాలో సైతం ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌లుగా బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానంటూ గొప్పలు పోతున్న చంద్రబాబు ఏనాడూ బడుగుల అభ్యున్నతి గురించి ఆలోచించలేదన్నారు. సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి, కేవలం వారిని ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా ఉన్న జగనన్నకు మద్దతుగా నిలిచి ఎన్నికల్లో ఫ్యాన్‌కు గుర్తుకు ఓటు వేయడం ద్వారా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

సీఎం సభను జయప్రదం చేయండి

తాడిపత్రి: తాడిపత్రిలో ఈ నెల 28న నిర్వహించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తాడిపత్రిలోని తన నివాసంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం తాడిపత్రిలోని వైఎస్సార్ సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు ఎమ్మెల్యేల అభ్యర్థులు హాజరవుతారన్నారు. వైఎస్సార్ సీపీ పీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆర్‌ఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- జేసీ అనుచరుల కవ్వింపు చర్యలు
- కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లే యత్నం
- అడ్డుకున్న పోలీసులు



కార్యాలయంలోకి చొచ్చుకెళుతున్న జేసీ అనుచరులను అడ్డుకుంటున్న పోలీసులు

తాడిపత్రి అర్బన్: నామినేషన్ల పరిశీలన సందర్భంగా స్థానిక ఆర్‌ఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. జేసీ అనుచరులు కవ్వింపు చర్యలకు పాల్పడి వైఎస్సార్ సీపీ శ్రేణులను రెచ్చగొట్టారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. అదే సమయంలో కార్యాలయంలోకి చొచ్చుకువెళ్లేందుకు టీడీపీ శ్రేణులు ప్రయత్నించగా అతికష్టంపై పోలీసులు అడ్డుకున్నారు. వివరాలు.. శుక్రవారం ఉద యం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను అధికారులు చేపట్టారు. పరిశీలన కార్యక్రమానికి అభ్యర్థితో పాటు బలపరిచే వ్యక్తులు మాత్రమే వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి, జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు వచ్చారు. అప్పటికే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తరఫున ఆయన కుమారుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో పాటు న్యాయవాది శ్రీనివాసులు మరో ఇద్దరు ఆర్‌ఓ కార్యాలయంలో ఉన్నారు. ఇరుపార్టీలకు చెందిన కార్యకర్తలు ఆర్‌ఓ కార్యాలయం బయట వేచి ఉన్నారు. ఆ సమయంలో అటుగా వచ్చిన జేసీ ప్రభాకరరెడ్డి, ఆయన అనుచరులు కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో పోలీసుల దృష్టిని ఏమార్చి ఆర్‌ఓ కార్యాలయం దిశగా దూసుకెళ్లారు. సకాలంలో స్పందించిన పోలీసులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సాయంతో జేసీ వర్గీయులను అడ్డుకున్నారు. వెంటనే పారామిలటరీ బలగాలను రంగంలోకి దింపి ఇరువర్గాల వారిని అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

ఉష్ణోగ్రతలు పెరుగుతాయ్.. జాగ్రత్త

అనంతపురం అగ్రికల్చర్: రాగల నాలుగు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే పరిస్థితి ఉందని రేకుల కుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సహదేవరెడ్డి, డాక్టర్ జి.నారాయణస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాగల నాలుగు రోజులు పగటి ఉష్ణోగ్రతలు 42.4 నుంచి 43.7 డిగ్రీల మధ్య నమోదు కావచ్చన్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా 26.5 నుంచి 27.8 డిగ్రీల మధ్య ఉండవచ్చన్నారు. గాలిలో తేమశాతం ఉదయం పూట 46 నుంచి 52, మధ్యాహ్న సమయంలో కనిష్టంగా 17 నుంచి 23 శాతం మధ్య రికార్డు కావచ్చని తెలిపారు. నైరుతి దిశగా వడగాల్పులు 6 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపారు. ఉష్ణోగ్రతల పెరుగుదల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు, జీవాలకు పశుగ్రాసం, నీడ, నీళ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వడదెబ్బ బారి నుంచి తప్పించుకోవాలంటే మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదన్నారు. మంచినీరు, మజ్జిగ, ఓఆర్‌ఎస్, గ్లూకోజ్, నిమ్మరసం, బియ్యంనీరు (తోరణి), కొబ్బరి నీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. వదులుగా ఉండే తెల్లటి కాటన్ దుస్తులు, టోపీ, గొడుగు, శరీర అవయవాలకు సూర్యరశ్మి తాకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యసహాయం తీసుకోవాలని తెలిపారు.

బెంబేలెత్తుతున్న జనం..

గత ఐదారు రోజులుగా సూరీడు మండిపోతుండటంతో 'అనంత' అగ్నిగుండంలా ఉడికిపోతోంది. పగలనక, రాత్రనక భానుడు ప్రతాపం చూపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రిళ్లు కూడా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో 'అనంత' నిప్పుల కొలిమిలా మండుతోంది. 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న వడగాల్పులు జనానికి ముచ్చెటమలు పట్టిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూర్యప్రతాపం మొదలవుతుండగా సాయంత్రం 6 గంటల వరకు తగ్గడం లేదు. సాయంత్రం 6 గంటల సమయంలో కూడా ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీల మధ్య ఉండటం గమనార్హం. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు బయటకు రావాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది.

జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక



స్నేహిత్ సింహ, ధన్విత్

అనంతపురం: గోవాలో మే 15, 16, 17 తేదీల్లో జరిగే అండర్–14 టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు జిల్లాకు చెందిన స్నేహిత్ సింహ, ధన్విత్ ఎంపికయ్యారు. ఈ నెల07న అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే ఏపీ జట్టులో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఏపీ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా అభినందించారు.

ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రముఖ విద్యాసంస్థల్లో ఆర్డీటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కోర్సుల్లో ఉచితంగా అడ్మిషన్లు కల్పించేందుకు పోటీ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆర్డీటీ సెట్‌కు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు ఆ సంస్థ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.మోహన్ మురళి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్డీటీ సంస్థలో స్పాన్సర్ మెంబర్‌గా ఉంటూ ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు సైతం అర్హులు. ఏపీ స్టేట్ సిలబస్‌లో పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పదో తరగతి మార్కుల జాబితా (ఇంటర్నెట్ కాపీ), ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరి వారికి)తో పాటు మూడు ఫొటోలు జత పరిచి సమీపంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుంది. అనంతపురం అర్బన్ విద్యార్థులు ఆర్డీటీ ప్రధాన కార్యాలయంలోని ఎడ్యుకేషన్ విభాగంలో దరఖాస్తులు అందజేయాలి. మే 10వ తేదీ వరకూ దరఖాస్తుకు గడువు నిర్దేశించగా, అదే నెల 19న పోటీ పరీక్ష నిర్వహిస్తారు. పూర్తి వివరాలకు 08554- 271353, 271354లో సంప్రదించవచ్చు.

ప్రమాదంలో యువ రైతు మృతి



దేవేంద్ర (ఫైల్)

బొమ్మనహాళ్: కర్ణాటకలో చోటు చేసుకున్న ప్రమాదంలో బొమ్మనహాళ్ మండలం హరేసముద్రం గ్రామానికి చెందిన యువ రైతు దేవేంద్ర (34) మృతి చెందాడు. మృతుడి బంధువులు తెలిపిన మేరకు... కణేకల్లు మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన వెంకటేశులు బొలెరో వాహనంలో దేవేంద్రతో పాటు గ్రామానికి చెందిన గురులింగ మిరప పంటను వేసుకుని కర్ణాటకలోని బ్యాడిగ మార్కెట్‌కు తీసుకెళ్లారు. అక్కడ పంటను విక్రయించిన అనంతరం గురువారం రాత్రి తిరుగు ప్రయాణమైన వారు కర్ణాటకలోని దావణగెరె సమీపంలో అనగోడు వద్దకు చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బొలెరో బోల్తాపడింది. ఘటనలో దేవేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన గురులింగను బళ్లారిలోని విమ్స్‌కు తరలించారు. దేవేంద్రకు భార్య జ్యోతి, ఓ కుమారుడు ఉన్నాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

10TH TUTIONS

■10th ఫెయిల్ అయిన సబ్జెక్ట్స్‌కి పాస్ గ్యారెంటీతో కోచింగ్ ఇవ్వబడును. సంప్ర : BPL కోచింగ్ సెంటర్, కళాజ్యోతి సర్కిల్, 8121661651, ధర్మవరం. [A-784622]

DMLT ADMISSIONS

■DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q : ఇంటర్ పాస్ (ఏ గ్రూపైన) అర్హులైన వారికి విద్యాదీవెన. SEEDS కాలేజ్, కమలానగర్, ATP. సెల్ : 9440255034, 8897761840. [A-1962]

ఉచిత పాలిటెక్నిక్ విద్య

■10th పాస్ + పాలీసెట్ లో క్వాలిఫైడ్ ర్యాంకు స్టూడెంట్స్ కి పాలిటెక్నిక్ కోర్సు నందు ఫ్రీ ఎడ్యుకేషన్, కాలేజీలో హాస్టల్ వసతి కలదు. క్వాలిఫై కాని స్టూడెంట్స్‌కి ఓన్లీ హాస్టల్ ఫీజు. సంప్ర : జి. మురళీ, సెల్ : 9030651651. [A-1971]

REAL ESTATE

PLOTS FOR SALE

■రాప్తాడు, బెంగళూరు హైవే AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ PLEASANT VALLEY లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1949]

■అనంతపురము, ఆలమూరు AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ GMR కాలనీలో కొత్త విల్లా ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి : 9121510333, 9392183377, 9281024684. [A-1951]

■A.P. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ హంపాపురం ప్రక్కన NH44 వద్ద AHUDA ఆమోదిత లేఅవుట్ మహతిగ్రూప్ హైవే కౌంటీలో కొత్త ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1950]

WANTED LAND

■Plots / Houses / Apartments / Commercial Complex / Farm Land / Lay out Development కొరకు ల్యాండ్ కావలెను . Cell: 7997774369. [A-1229]

HOUSE FOR SALE

■House for Sale రామ్‌నగర్ రిజిష్టర్ ఆఫీస్ దగ్గర ఉత్తరం ఫేస్‌గల ఇల్లు అమ్మకానికి కలదు. కొలతలు 23X95 అడుగులు (5 Cents), ATP. Ph: 7013455889. [C-800203]

SERVICES

CHANGE OF NAME

■I, SUNITHA JADAPOLA, I need correction of my name in my husband's Passport No. M0934303 to be change my name from SUNEETHA JADAPOLA to SUNITHA JADAPOLA through my Passport No. Y8215650. Henceforth my name known as SUNITHA JADAPOLA W/o RAVEENDRA REDDY JADAPOLA, D.No: 10/1, Sivampalli (V), Tadimarri (M), Sri Satya Sai District. (A.P.) - 515631. [A-1228]

WANTED

■ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA హౌసింగ్ ప్రాజెక్ట్ కొరకు నిష్ణాతులైన సివిల్ ఇంజనీర్స్ కావలెను. హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్ : 94911 11104. [A-1963]

■ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185052]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-51]

■Amazon wanted delivery boys only. Job location @ Hindupur. Attractive salary. Qual: 10th to Intermediate. Cell : 7093614662. [A-1964]

■అనంతపురము టౌన్ + పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకుసెక్యూరిటీ గార్డ్స్ (Male) & స్వీపర్ (స్త్రీలు) కావలెను. (ఉ. 10 నుండి సా. 6 గం॥ మధ్య ఫోన్ చేయండి). సెల్ : 9381838140. [A-1968]

■సేల్స్ రెప్రెజెంటేటివ్స్ (పురుషులు మాత్రమే) కావలెను. స్థానికులై ఉండవలెను. Q : ఇంటర్ / డిగ్రీ. వయస్సు : 30 సం॥ పైన. అడ్రస్ : ఇలాహి ఏజెన్సీస్, రైల్వే స్టేషన్ రోడ్డు, R.C నగర్, అనంతపురము. సెల్ : 9848604533 [A-1969]

■M.G.B.మొబైల్స్ (మహీంద్రా అధీకృత డీలర్) లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు కావలెను. కనీసం డిగ్రీ చదివి ఉండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు సంప్ర : 8333929186, Timings : 9-30 AM to 6-30 PM. [A-1959]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA ప్రాజెక్ట్ కొరకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది కావలెను. టీమ్ తో సహా వచ్చిన వారికి & హౌసింగ్ ప్రాజెక్ట్స్ నందు మార్కెటింగ్ చేయువారికి ప్రాధాన్యత. ప్రతి ఒక్క మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌కు ఆకర్షణీయమైన జీతం. ప్రారంభ వేతనం : 12,000 to 15,000. సంప్ర : 9989452444. [A-1967]

గమనిక


సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దగ్గుపాటి నామినేషన్‌పై అభ్యంతరాలు

అనంతపురం కార్పొరేషన్: అనంతపురం అసెంబ్లీ స్థానానికి టీడీపీ తరఫున బరిలో దిగిన దగ్గుపాటి వెంకటప్రసాద్ నామినేషన్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఆర్‌ఓ గ్రంధి వెంకటేష్ చేపట్టారు. అభ్యర్థి అఫిడవిట్‌లో పేర్కొన్న విరుద్ధమైన సమాచారాన్ని, దాచిపెట్టిన అంశాలపై అభ్యంతరాలు తెలుపుతూ నామినేషన్‌ను తిరస్కరించాలని పలువురు కోరారు. అభ్యంతరాలు ఇవే:

- చరాస్తులకు సంబంధించి అంశాలు ఫారం -26లో పొందుపర్చలేదు. 2015లో రాప్తాడు తహసీల్దార్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నేత ప్రసాదరెడ్డి హత్య జరిగింది. ఆ కేసు చార్జ్‌షీట్ క్రైమ్ నెంబర్ 56లో ప్రసాద్ పేరున ఉన్న స్కార్పియో (ఏపీ-23-ఏడీ-0033)ను నిందితులు వాడినట్లు నిర్ధారించి రాప్తాడు పోలీసులు సీజ్ చేశారు. క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ అంశాలను కూడా ఫారం 26లో తెలపలేదు.
- ఈ నెల 18న వేసిన నామినేషన్‌లో విద్యార్హతకు సంబంధించి నోటరైజ్‌డ్ అఫిడవిట్ పేజీ నంబర్ 15లోని 10వ కాలమ్‌లో ఎంఏ పొలిటికల్ సైన్స్‌ను ఇండోర్‌లోని రాణి అహల్యాబాయి యూనివర్సిటీలో (1987-1989) పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదే నిజమైతే అభ్యర్థి వయస్సు తప్పుగా తేలుతుంది. ఈ లెక్కన ఆయన వయసు అప్పట్లో 15 ఏళ్ల మాత్రమే అవుతుంది. అలాగే ఈ నెల 24న దాఖలు చేసిన నామినేషన్‌లో అఫిడవిట్ పేజీ నంబర్ 15లోని 10వ కాలమ్‌లో కర్నూలు జిల్లా బనగానిపల్లిలోని వాసవీ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు విద్యార్హతలకు పొంతన కుదరడం లేదు.
- సముచిత ప్రభుత్వం, ఏదైనా పబ్లిక్ కంపెనీ లేదా కంపెనీల కాలమ్ 9 (బీ)తో ఒప్పందాల వివరాలను అఫిడవిట్‌లో ప్రస్తావించలేదు. కాలమ్ 9(బీ) సబ్ క్లాజ్(ఇ)లో అభ్యర్థి అవును అని మాత్రమే పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనల ప్రకారం తప్పనిసరిగా వివరాలు పేర్కొనాల్సి ఉంది.
- డీవీ గ్రూప్ ఆఫ్ కంపెనీలో భాగమైన డీవీ ఇన్‌ఫ్రా అండ్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నా.. ఆ వివరాలను పేర్కొనలేదు.

టీడీపీ నాయకుల అత్యుత్సాహం



గాయపడిన నరేష్

కళ్యాణదుర్గం: స్థానిక 12వ వార్డులోని ఎర్రనేల వీధిలో టీడీపీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శుక్రవారం సాయంత్రం ఎర్రనేల వీధిలో ఆ పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మెప్పు పొందేందుకు స్థానిక నాయకులు భారీ ఎత్తున టపాసులు పేల్చారు. ఘటనలో అక్కడే ఉన్న యువకుడు నరేష్ మెడపై టపాసులు పడి పేలి తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందజేయించారు. ఇదే ఘటనలో మరో చిన్నారికి సైతం గాయాలైనట్లు తెలిసింది. టపాసులు పేల్చొద్దని చెబుతున్నా టీడీపీ కార్యకర్తలు, నాయకులు వినకుండా ప్రమాదాలకు కారణమయ్యారని స్థానికులు వాపోయారు.

అబార్షన్ వికటించి గర్భిణి మృతి

- కర్నూలు జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్ష
- ఆడశిశువుగా నిర్ధారించిన స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు
- గుంతకల్లులోని ప్రైవేట్ క్లినిక్‌లో అబార్షన్



మాధవి మృతదేహం

గుంతకల్లు: ప్రైవేట్ క్లినిక్‌లో అబార్షన్ చేయించుకున్న గర్భిణి పరిస్థితి విషమించి మృతి చెందింది. విషయం తెలుసుకున్న క్లినిక్ నిర్వాహకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. వివరాలు... విడపనకల్లు మండలం చీకలగురికి గ్రామానికి చెందిన వెంకటేష్‌కు ఐదేళ్ల క్రితం వజ్రకరూరు గ్రామానికి చెందిన మాధవి (22)తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం మాధవి మరోసారి గర్భం దాల్చడంతో కర్నూలు జిల్లా డోన్‌లోని ఓ స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్ష చేయించారు. పరీక్షల్లో గర్భస్థ శిశువు కూడా ఆడపిల్లేనని తేలింది. దీంతో అబార్షన్ చేయించేందుకు సిద్ధమైన మాధవి కుటుంబసభ్యులు గుంతకల్లులోని తిలక్‌నగర్‌లోని తన ఇంట్లోనే ప్రైవేట్‌గా క్లినిక్ నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంను సంప్రదించారు. రెండు రోజుల క్రితం తన తల్లితో కలసి ఆమెకు ఏఎన్‌ఎం అబార్షన్ చేశారు. ఆ సమయంలో తీవ్ర రక్తస్రావం కావడంతో గర్భిణి పరిస్థితి విషమించింది. ఏఎన్‌ఎం చేతులెత్తేయడంతో మాధవిని కుటుంబసభ్యులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక శుక్రవారం ఉదయం ఆమె మృతి చెందింది. విషయం తెలుసుకున్న వెంటనే ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో సహా ఏఎన్‌ఎం అజ్ఞాతంలోకి వెళ్లింది. గుంతకల్లు రెండో పట్టణ పోలీసులు ప్రభుత్వాస్పత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతురాలి కుటుంబసభ్యులు మాట్లాడుతూ.. అబార్షన్ పేరుతో వేలాది రూపాయలు దండుకుని చివరకు ప్రాణం తీశారంటూ బోరున విలపించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అనుమానంతో అంతమొందించాడు

పుట్టపర్తి అర్బన్: అనుమానంతో భార్యను కడతేర్చిన భర్త ఉదంతం వెంగళమ్మచెరువులో శుక్రవారం రాత్రి వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన వివరాలను పుట్టపర్తి రూరల్ మండలం ఎస్‌ఐ కృష్ణమూర్తి మీడియాకు వెల్లడించారు. మండల పరిధిలోని బత్తలపల్లికి చెందిన త్రివేణి (25)కి వెంగళమ్మచెరువుకు చెందిన సుదర్శన్, అరుణమ్మ దంపతుల మూడో కుమారుడు పవన్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం కలిగారు. సాఫీగా సాగిపోతున్న వీరి సంసారంలో ఇటీవల గొడవలు ప్రారంభమయ్యాయి. త్రివేణి కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడినా, ఇతరులతో మాట్లాడినా పవన్ అనుమానపడేవాడు. రోజురోజుకూ అనుమానం పెనుభూతంగా మారింది. దీనికితోడు పవన్ తాగుడుకు బానిసయ్యాడు. మద్యం మత్తులో తరచూ భార్యతో గొడవ పెట్టుకునేవాడు. శాడిస్టుగా ప్రవర్తిస్తుండేవాడు. పెద్దలు మందలించినా అతనిలో మార్పురాలేదు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో త్రివేణి పిల్లలను నిద్రపుచ్చి ఇంట్లో టీవీ చూస్తోంది. ఆ సమయంలో పవన్ పూటుగా తాగి ఇంటికి చేరుకున్నాడు. మాంసం కోసే కత్తి తీసుకుని భార్య మెడ, తల భాగాల్లో విచక్షణారహితంగా నరికాడు. దీంతో త్రివేణి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఇదే కాంపౌండ్‌లో ఉంటున్న పవన్ తల్లిదండ్రులు, అన్నలు, ఇరుగుపొరుగువారు పరుగున రాగా.. అప్పటికే త్రివేణి రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. భార్యను చంపిన తర్వాత పవన్ అక్కడే చూస్తూ నిల్చుండిపోవడం చూసి అందరూ నిశ్చేష్టులయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

హామీలన్నీ అమలు చేశాం




అనంతపురం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనంత, 15వ డివిజన్‌లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

- మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవండి
- పార్టీలన్నీ ఏకమైనా వైఎస్సార్‌సీపీదే విజయం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్: ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. అన్ని వర్గాలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఏ.నారాయణపురం పంచాయతీ పరిధిలో 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా రాజకీయాలకు అతీతంగా పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు అండగా నిలిచామన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే సత్తా లేకనే దొంగలంతా ఏకమైనట్లు ఆరోపించారు. చంద్రబాబు పాలనంతా అబద్ధాలు, మోసాలే అన్నారు. చంద్రబాబు ఇచ్చే అబద్ధపు హామీలు నమ్మితే మోసపోతారని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు మంచి చేసింది కాబట్టే.. ఓటు వేయమని ధైర్యంగా అడుగుతున్నామని పేర్కొన్నారు. తన హయాంలో ప్రజలకు ఇది చేశానని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఎంపీటీసీ నాగేంద్ర, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ హుస్సేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాయల్ మనోజ్‌కుమార్, బళ్లారి వెంకటరాముడు, మల్లెల వేణుగోపాల్, జగన్‌మోహన్ రెడ్డి, కృష్ణవేణి, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ'

అనంతపురం కార్పొరేషన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో అనంతపురం నియోజకవర్గంలో రూ.2,300 కోట్లకు పైగా సంక్షేమం, రూ.1,045 కోట్ల అభివృద్ధి సాధ్యపడింది. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉంటనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 15వ డివిజన్‌లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పథకం పొందాలంటే జన్మభూమి కమిటీల దయ దాక్షిణ్యాలుండాల్సిందేనన్నారు. వారు ఎస్ అంటేనే.. పథకం వచ్చే దౌర్భాగ్యా పరిస్థితులు ఉండేవన్నారు. ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉన్న సమయంలో పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకుని, ఇంటి వద్దకే పాలననందిస్తామని చెప్పారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మేయర్ వసీం, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా, సైఫుల్లాబేగ్, ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, శ్రీదేవి, కృష్ణవేణి, కార్పొరేటర్లు గూడూరు మల్లికార్జున, కమల్‌భూషణ్, ఇసాక్, జయలలిత, లీలావతి, కో–ఆప్షన్ సభ్యురాలు ఉమామహేశ్వరి, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ శివరామిరెడ్డి, కన్వీనర్లు చింతా సోమశేఖర్ రెడ్డి, చింతకుంట మధు, నాయకులు వనారస బలరాం, జానీ, శంకర్‌రెడ్డి, లక్ష్మి, లోకేష్, శేఖర్‌నాయుడు, రంగారెడ్డి, పెద్దిరెడ్డి, హనుమంత్ రెడ్డి, బాబయ్య, ఫర్టిలైజర్ వెంకటేశ్, హనుమంతు, గోపాల్‌మోహన్, ఉష, జాహ్నవి, జానీ, అమర్‌నాథ్ రెడ్డి, శోభాబాయి, సుజాత రెడ్డి, సుహాసిని, దేవి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం




వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, యర్రగుంటలో జరిగిన రోడ్డు షోకు తరలివచ్చిన ప్రజలు

- పరిటాల కుటుంబాన్ని ఇంటికి పంపుదాం
- ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే గెలుపు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: గత ఎన్నికల్లో పరిటాల కుటుంబం ఓడిపోవడంతో ఐదేళ్ల పాటు పరిటాల సునీత ఊరు విడిచిపోయింది. పరిటాల శ్రీరామ్ ధర్మవరం పోయాడు. పరిటాల కుటుంబం లేకపోవడంతో ఈ ఐదేళ్ల నియోజకవర్గం ఎంతో ప్రశాంతంగా ఉంది. ఈ ఎన్నికల్లో కూడా పరిటాల కుటుంబాన్ని ఇంటికి పంపితే నియోజకవర్గం ప్రశాతంతగా ఉంటుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గొందిరెడ్డిపల్లి, యర్రగుంట, పుల్లలరేవు, బొమ్మేపర్తి, లింగనపల్లి, గొల్లపల్లి, మరూరు, చాపట్ల గ్రామాల్లో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి పథకాలను వివరించారు. అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. చివరకు వలంటీర్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇంటి దగ్గరకు వెళ్లి పింఛన్లు ఇచ్చే ప్రక్రియను సైతం అడ్డుకున్నారని మండిపడ్డారు. జగనన్న మళ్లీ వస్తేనే పథకాలు అందుతాయని.. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. మండలంలోని శాశ్వతంగా సాగు నీటి సమస్య తలెత్తకుండా తోపుదుర్తిలో డ్యాం నిర్మించి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. తోపుదుర్తిలో డ్యాం కట్టేందుకు 1,400 ఎకరాలకు త్యాగం చేశామని.. తోపుదుర్తిలో డ్యాం కడితే రాప్తాడు మండలం కోనసీమగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హంద్రీ–నీవా కాలువ ద్వారా పాలబావి, ఎం.చెర్లోపల్లి, మరూరు, చాపట్ల గ్రామాలకు తాగు, సాగు నీటిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. కాలువ పనులు 90 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి వచ్చే సంవత్సరం మీ చెరువులకు నీటిని అందిస్తామన్నారు. గొందిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో పీఏబీఆర్ ధర్మవరం కుడికాలువ నుంచి రూ.2 కోట్లు వెచ్చించి నూతనంగా కాలువ ఏర్పాటు చేసి బొమ్మేపర్తి, లింగనపల్లి, గంగలకుంట గ్రామాల చెరువులకు మూడేళ్ల పాటు నీటిని అందించామన్నారు. మళ్లీ జగనన్న పాలనలో మరో 5 ఏళ్లు కూడా నీటిని అందిస్తామన్నారు.

గెలిపిస్తే చేయబోయే పనులు ఇవే..

తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే 30 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించి ఉపాధి కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మూడు రిజర్వాయర్లు పూర్తి చేసి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీటిని అందిస్తామని వెల్లడించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే రూ.150 కోట్లు మంజూరు చేపించుకున్నట్లు తెలిపారు. పనులు వేగంగా జరుగుతున్నాయని.. త్వరలో పూర్తి చేస్తామన్నారు. 17 వేల ఇళ్లు కట్టించామని.. మరో 13 వేల ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వీటిని కూడా కట్టిస్తామన్నారు. అదే పరిటాల సునీత అధికారంలోకి వస్తే ఆమె మానిఫెస్టో ఇలా ఉంటుందని చెప్పారు. ఆమె అధికారంలోకి వస్తే తాటా తీస్తుంది. ఆమె అధికారంలోకి వస్తే తోలు తీస్తుంది. ఆమె అధికారంలోకి వస్తే చీమను నలిపినట్లు నలుపుతుంది. ఆమె అధికారంలోకి వస్తే కింద పడేసి తొక్కుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

పుట్టుకతోనే పరిటాల శ్రీరామ్ సన్యాసి

పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమయంలో పరిటాల శ్రీరామ్ 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి 26 వేల ఓట్లతో ఓడిపోవడం జరిగిందన్నారు. వాళ్ల జీవితంలో ఎన్నాడు చూడని ఘోర పరాజయం చవి చూశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా సునీతమ్మ 40 వేల మెజార్టీతో ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ధర్మవరం టికెట్ ఇవ్వకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని శ్రీరామ్ చెప్పారు.. కొత్తగా సన్యాసం చేయాల్సిన పని లేదని, పుట్టుకతోనే సన్యాసి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఐడీసీ చైర్మన్ నల్లప రెడ్డి, ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



గోవింద్ నాయక్‌ను పార్టీలోకి ఆహ్వానించిన తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి

ఆత్మకూరు: మండలంలోని వేపచెర్ల తండాకు చెందిన గోవింద్ నాయక్ టీడీపీని వీడారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి గోవింద్ నాయక్‌కు వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రకాష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్

అనంతపురం: అనంతపురం రూరల్ మండలంలో సమస్యాత్మక గ్రామం అయిన కందుకూరులో శుక్రవారం రూరల్ డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్, గ్రామసభ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సంకల్పించామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి, ఓటుహక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇటుకలపల్లి ఎస్‌ఐ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని 31వ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటలకు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం జరగనుంది. ఓబులదేవ్ నగర్ (అరవింద్ నగర్ సీఎస్‌ఐ చర్చి) నుంచి ప్రచారం ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే అనంత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు తరలిరావాలన్నారు.

పన్నులు వసూలు చేయాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ సుమన జయంతి

ఆత్మకూరు: మండలంలో పంచాయతీ సిబ్బంది పన్నులు వసూలు చేయాలి. పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని డీఎల్‌పీఓ సుమన జయంతి తెలియజేశారు. శుక్రవారం ఆత్మకూరు మేజర్ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. రికార్డుల విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీకి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు.

తొలి ఓటు వైఎస్సార్‌సీపీకే



ఎమ్మెల్యే అనంత సమక్షంలో పార్టీలో చేరిన రూరల్ పంచాయతీకి చెందిన యువత

అనంతపురం కార్పొరేషన్: అనంతపురం రూరల్ పంచాయితీకి చెందిన కొంత మంది యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తన నివాసం వద్ద పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తొలి ఓటు వైఎస్సార్‌సీపీకే వేస్తామని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన ఆదర్శప్రాయంగా ఉందన్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉంటేనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో రాజసింహ, శివప్రసాద్, మురళీ, మారుతి, మహి, శ్రీరాం, రియాజ్, ఇలియాజ్, భార్గవ్, శశికాంత్, లక్ష్మణ్ ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత అనంత చంద్రారెడ్డి, 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ తదిరతులు పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ఆత్మకూరులో ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి నయనతారెడ్డి

ఆత్మకూరు: ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి పక్రాష్‌రెడ్డికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకురాలు తోపుదుర్తి నయనతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఆత్మకూరులో ప్రకాష్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయడానికి తోపుదుర్తి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలత, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బాలపోతన్న, యూత్ కన్వీనర్ కొండా రెడ్డి, వైస్ ఎంపీపీలు విజయ్, నీలిమ, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పార్వతమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ చిన్నక్క, మాజీ మహిళ కన్వీనర్ సుభద్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, వాసుదేవరెడ్డి, శివారెడ్డి, వెంకట్రాముడు, చెన్నారెడ్డి, నాగభూషణం రెడ్డి, అతిక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, బాబయ్య, వన్నూరప్ప, దామోదర్‌రెడ్డి, ఎర్రిస్వామి, వన్నూరప్ప, వెంకటేష్, శంకర నారాయణరెడ్డి, ఈశ్వరరెడ్డి, తరుణ్, వేణు, జయచంద్ర, ఓబీ టైలర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

పిల్లిగుండ్ల కాలనీలో జోరుగా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం పిల్లిగుండ్లకాలనీలో చరిత్రలో లేనివిధంగా ఈ ఐదేళ్లలో అభివృద్ధి పనులు జరిగాయని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్ అన్నారు. శుక్రవారం పిల్లిగుండ్లకాలనీలో రెండోరోజు జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. పరిటాల సునీత పదేళ్ల పాటు మంత్రిగా, ఎమ్మెల్యేగా పని చేసినా ఈ పంచాయతీ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే కాగానే పంచాయతీ మొత్తం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగిందన్నారు. పంచాయతీ నిధులతో పాటు ఎమ్మెల్యే తన సొంత నిధులు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అలాగే ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలిగించేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీగా బోయ శాంతను గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకన్న, లాలు, రామస్వామి, వెంకటేశ్వర్లు, నాగరాజు,రమేష్‌యాదవ్, తిమ్మ, అన్సర్, శేఖర్, రాము, సూరి, ప్రసాద్, మల్లికార్జున, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రచారంలో అంగన్‌వాడీ హెల్పర్



టీడీపీ నాయకులతో కలసి ప్రచారంలో పాల్గొన్న అంగన్‌వాడీ హెల్పర్ లక్ష్మీదేవి (వృత్తంలో మహిళ)

కనగానపల్లి: వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని అభ్యంతరాలు చెబుతున్న టీడీపీ నాయకులు వారు మాత్రం అంగన్‌వాడీ సిబ్బందిని తమ ప్రచారంలో వాడుకుంటున్నారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్ లక్ష్మీదేవి రాప్తాడు టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటోందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ వేతనం తీసుకొంటూ ఒక పార్టీకి మద్దతుగా ప్రచారం చేయటం తప్పని తెలిసినా ఆమె ఒక టీడీపీ కార్యకర్తగా ప్రచారంలో పాల్గొంటోంది. అంగన్‌వాడీ హెల్పర్‌పై ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

ఎమ్మెల్యే 'అనంత'ను ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులు

అనంతపురం కార్పొరేషన్: నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధికి పరితపించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కుటుంబీకులు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని ఆజాద్‌నగర్‌లో ఎమ్మెల్యే అనంత కుటుంబీకులు అనంత మాలతి, అనంత సువర్ణ, అనంత నందిత, అనంత మేఘన, అనంత లిఖిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ సుపరిపాలనను ఓసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఐదేళ్లలో అనంతపురంలో జరిగిన మార్పును గమనించాలన్నారు.

టీడీపీని వీడిన నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వారధి నాయుడు, దేవరాజు యాదవ్, రాప్తాడు మండలంలోని బొమ్మేపర్తి గ్రామానికి చెందిన దాసరి ఎర్రిస్వామి, దాసరి అశోక్ టీడీపీని వీడారు. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, బొమ్మేపర్తి సర్పంచు ఆనంద్ రెడ్డి, నాయకులు ననసకొట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్

అనంతపురం: జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 28 నుంచి 30 వరకూ కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరులో జరగనున్నాయి. ఇందుకు సంబంధించి సన్నాహక పోటీలు ఆర్డీటీ క్రీడా గ్రామంలో ఈ నెల 21 నుంచి జరిగాయి. శుక్రవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేశులు, ఆర్డీటీ గ్రాస్ రూట్ లెవల్ కో–ఆర్డినేటర్ వంశీ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు ఉచితంగా దుస్తులు, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. సౌత్ జోన్ పోటీల్లో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, కోచ్‌లు మహేష్, సింహాద్రి, లక్ష్మీనారాయణ, వరుణ్ ,బద్రి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.

అనంతపురం అర్బన్‌లో 7 నామినేషన్ల తిరస్కరణ

అనంతపురం రూరల్: అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్లను శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో పకడ్బందీగా పరిశీలించారు. 28 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. వాటిలో వివిధ కారణాలతో 7 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అనంత వెంకటరామిరెడ్డి, టీడీపీ అభ్యర్థి డి.ప్రసాద్‌తో పాటు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన 21 నామినేషన్లు ఆమోదం పొందాయని వెల్లడించారు.

రాప్తాడులో 17 నామినేషన్లు..

రాప్తాడు: రాప్తాడు అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్లలో 17 నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్వో వసంత బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అభ్యర్థులు వేసిన నామినేషన్లను అధికారులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 11 మంది వేసిన నామినేషన్లను తిరస్కరించారు.

తిరస్కరించిన నామినేషన్లు ఇవే..

రాప్తాడు అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డమ్మీ అభ్యర్థిగా తోపుదుర్తి శైలజా, టీడీపీ తరఫున పరిటాల శ్రీరామ్ వేసిన నామినేషన్లను తిరస్కరించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులు కే.కిషోర్ కుమార్, సానే ఉమారాణి, సంతోష్ కుమార్ రావ్, ఆముదాల క్రాంతి కుమార్, కే.ప్రకాష్ రెడ్డి, ఈడిగ రాజగోపాల్, బేస్తా తిమ్మరాయుడు, శ్రీ రెడ్డి సునీతమ్మ, నాగరాజు వేసిన 17 నామినేషన్లను తిరస్కరించారు. ప్రస్తుతానికి 15 మంది బరిలో ఉన్నారని.. ఈనెల 29న అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. అనంతరం తుది జాబితా వెల్లడిస్తామని తెలిపారు.

ఉచిత యోగా శిక్షణ

అనంతపురం సెంట్రల్: వివేకానంద యోగా కేంద్రం, అనంతపూర్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9 నుంచి 18 సంవత్సరాల్లోపు విద్యార్థులకు ఉచిత యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు అసోషియేషన్ అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి శుక్రవారం తెలిపారు. షిర్డీనగర్‌లోని వివేకానంద భవన్‌లో శనివారం జిల్లా జడ్జి చేతుల మీదుగా శిక్షణను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రామ్‌నగర్, సోమనాథ్ నగర్‌లో బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ భవన్, అశోక్ నగర్ సరస్వతీ విద్యామందిరం, వివేకానంద భవన్, సీపీఆర్ స్కూల్, గుత్తి రోడ్డు మాంటిస్సోరి స్కూల్ శిక్షణ ఉంటుంది.

10th Fail ట్యూషన్స్
6th to 10th Class Bridge Course
శేఖర్ కోచింగ్ సెంటర్
C/o. PRK జూనియర్ కాలేజీ | హాస్టల్ కలదు
3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP
9440045441|9441551930

ముమ్మరంగా వాహనాల తనిఖీ

అనంతపురం: జిల్లా కేంద్రంలో శుక్రవారం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్గ్‌లో వాహనాలను తనిఖీ చేశారు. టూ టౌన్ సీఐ క్రాంతి కుమార్ నాయక్ నగర్ రైల్వే గేటు సమీపంలో, త్రీ టౌన్ సీఐ ధరణి కిశోర్ ఆధ్వర్యంలో శ్రీ సెవన్ కన్వెన్షన్, నాలుగో పట్టణ సీఐ ఆర్.ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో చంద్రబాబు కొట్టాలలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్రమ మద్యం, డబ్బు, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన వస్తువులు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించారు.

మట్కా బీటర్ అరెస్ట్

అనంతపురం: నగరంలోని వెంకట రెడ్డి కాలనీలో మట్కా బీటర్‌ను అరెస్ట్ చేసినట్లు త్రీ టౌన్ సీఐ ధరణి కిశోర్ తెలిపారు. చౌడప్ప అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో డబ్బులు కట్టించుకుని మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ.5 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

మే 1న ఉచిత ఖత్నా

అనంతపురం సెంట్రల్: రాణినగర్‌లోని బాహామి బైతుల మాల్ షాదీమహల్ ఆవరణలో మే 1న ఉచిత ఖత్నా (వడుగులు) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రెసిడెంట్ జమీర్ అహమ్మద్, సిద్దిక్, అబ్దుల్, సత్తార్‌సాబ్, అబ్దుల్ సమీ, సమద్, అన్సర్ తెలిపారు. ఈనెల 30లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727

క్లుప్తంగా

గుత్తి ఆర్ఎస్‌లో ప్రచారం



పత్తికొండ రోడ్డు ఏరియాలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని తోళ్ల షాపు కాలనీ, పత్తికొండ రోడ్డులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అరవింద్ బాబు, వరదరాజులు, నాయకులు హోటల్ వెంకి, గద్దల నాగేంద్ర, మురళి ఆచారి, ఆటో ఖాజా, మస్తాన్, గాలీబ్, అంగడి వలి, డాడీ, పవన్, హరి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

బొమ్మనహాళ్: మండలంలోని నరసాపురం, తగ్గపర్తి గ్రామ సచివాలయాల పరిధిలోని వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. నరసాపురంలో 24 మంది, తగ్గపర్తిలో 9 మంది రాజీనామా చేశారు.

రాకెట్లలో విస్తృత ప్రచారం



రాకెట్లలో ప్రచారం చేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి సొంతూరు రాకెట్లలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. విశ్వేశ్వరరెడ్డి సోదరుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రచారం చేశారు. విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్, దెయ్యాల నాగరాజు, శ్రీనివాసులు, శీనా నాయక్, పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

గుంతకల్లుటౌన్: పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ గోవింద్‌నాయక్ కూతురు పుష్పావతి-చంద్రానాయక్ వివాహానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు వై.భీమిరెడ్డి, పార్టీ నేతలు సీబీ మంజునాథరెడ్డి, ఎం.తిమ్మారెడ్డి, పామిడి ఎంపీపీ మురళీరెడ్డి, గుత్తి హుసేన్‌పీరా, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలోని చెరువులన్నింటికీ కృష్ణా జలాలు

గుంతకల్లు రూరల్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే జిల్లాలోని చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపుతామని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురంలో శుక్రవారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉరవకొండ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ ఏడాది రూ.1500 కోట్ల ఇన్సూరెన్స్ నిధులు విడుదల చేశారని, చెప్పిన మాటకు కట్టుబడి రైతన్నలకు 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందజేస్తున్నారన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్న జగనన్నను రైతన్నలు ఆశీర్వదించి, మరోసారి సీఎం చేయాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న నాయకులు

విడపనకల్లు: మండలంలోని వేల్పుమడుగులో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి శుక్రవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, వైస్ ఎంపీపీ రాకెట్ల పుష్పావతి, విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, చాముండి, లత, సర్పంచు రామాంజనరెడ్డి, కరణం భీంరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న,బోయ శ్రీరాములు, నాగరాజురెడ్డి, నవీన్‌రెడ్డి, సుంకిరెడ్డి, తిమ్మారెడ్డి, బోయ పెద్దన్న , నగేష్, ఎర్రెప్ప, లక్ష్మిరెడ్డి, చిట్టిబాబు, లింగేశ్వర, మహేశ్ స్వామి, మఠం మల్లికార్జున, తిప్పేస్వామి, శేషిరెడ్డి, అశోక్‌రెడ్డి, హేమంత్ సునీల్ రెడ్డి, మేకల రామాంజినేయులు, నాగరాజు,బడ్డే మల్లికార్జున, హరిబాబు, శేఖర్, శ్రీరాములు, బోయ ఓబుళప్ప, గోపాల్, హనమంతు యాదవ్, ఉమాశంకర్, ఎంపీటీసీలు ఓబుళేసు, తిమ్మరాజు,సునీల్ రెడ్డి, ప్రసాదు, హంపయ్య, యువరాజు, ఉలిగన్న సచివాలయ కన్వీనర్ నాగరాజు,ఎల్లమ్మ, చంద్రక్క, సులోచన,శివమ్మ, చంద్రక్క తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే జగన్ లక్ష్యం

- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ



చాబాలలో గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణకు స్వాగతం పలుకుతున్న నాయకులు



ఉరవకొండ జామీయ మసీదు బయట ముస్లింలను కలిసి మద్దతు తెలపాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ

వజ్రకరూరు: అన్ని వర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని చాబాల, ఛాయాపురం గ్రామాల్లో ఇంటింటికీ విశ్వన్న కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. చాబాలలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. కర్రెమ్మ అవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. మెయిన్ బజారులో ఏర్పాటు చేసిన సభలో విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ మాట్లాడారు.

వైఎస్సార్ హయాంలో హంద్రీనీవా సామర్థ్యం పెంపు..

వైఎస్సార్ హయాంలో హంద్రీనీవా సామర్థ్యాన్ని 40 టీఎంసీలకు పెంచి, జిల్లాకు అండగా నిలిచారని విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ గుర్తు చేశారు. హంద్రీనీవా ద్వారా జిల్లాకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే.. అది వైఎస్సార్ పుణ్యమే అని అన్నారు. ఎన్నికల్లో టీడీపీ నాయకులు చేసే ఎత్తులను చిత్తు చేయాలని ప్రజలను కోరారు. ఛాయాపురం గ్రామంలో ఎన్నికల ప్రజలు నిర్వహిచారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దరూరు రమేష్‌బాబు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు లాయర్ ఉమాపతి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు వశికెర రమేష్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, వాణిజ్య విభాగం ప్ర ధాన కార్యదర్శి నాగరాజు శెట్టి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సర్పంచులు మల్లెల జగదీష్, మోనాలిసా, సురేంద్ర, కమలమ్మ, లక్ష్మయ్య, ఎంపీటీసీ పెన్నహోబిలం ,పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, యువజ విభాగం అధ్యక్షుడు గోవర్దన్, నాయకులు మారెన్న, భీమేష్, చక్రిస్వామి, రామచంద్ర, విజయ్‌మోహన్, జగన్ సూరి, నాగేంద్ర, రామాంజినేయులు, మల్లేష్, కొమ్మెచంద్ర, కర్రెప్ప, ఓబుళేసు, డి.రమేష్‌బాబు, తమ్మినేని జయన్న, కసిమూర్తి రాజేంద్ర, నరసింహులు, ఓబుశేసు, హనుమేష్, రామకృష్ణ, లక్ష్మణస్వామి, ఆదినారాయణ, సురేంద్ర, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మైనార్టీల అభ్యున్నతి

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీతోనే మైనార్టీల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. పవిత్ర శుక్రవారాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ జామీయ మసీదు బయట ముస్లింలను కలిసి రాబోవు ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. విశ్వేశ్వరరెడ్డి ముస్లింలను ఆప్యాయంగా పలకరించారు. యువనేత ప్రణయ్‌రెడ్డి బిలాల్ మసీదు బయట ముస్లింలను కలిసి విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.



చాబాలలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం



వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న పాల్తూరు నాయకులు

వైఎస్సార్‌సీపీలోకి పది కుటుంబాలు చేరిక

ఉరవకొండ: విడపనకల్లు మండలం పాల్తూరులో టీడీపీకి గట్టి షాక్ తగలింది. శుక్రవారం టీడీపీ ముఖ్యనేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్, శివప్పస్వామి, కార్తీక్, సందీప్, సుభాహన్, తేజు, బీటీ రాముడు, డాన్ సుంకన్న, అండయ్యగారి సంజప్ప, 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పాల్తూరు నాయకులు సన్నేగౌడ్, ఎంపీటీసీ వెంకటేష్, డిష్ వెంకటేష్, సుంకేరెడ్డి, ప్రకాష్, వన్నూర్‌స్వామి, రామాంజనేయులు, నజీర్ పాల్గొన్నారు.

చాబాలలో టీడీపీకి గట్టిషాక్

వజ్రకరూరు: చాబాలలో టీడీపీకి గట్టిషాక్ తగిలింది. శుక్రవారం చాబాలలో టీడీపీ నాయకులు దాసరి గురురాజు, దాసరి సంతోషికుమారితో పాటు మరో 30 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప పాల్గొన్నారు.

గుత్తిలో వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



చెట్నేపల్లిలో వైఎస్సార్ సీపీలో చేరిన 100 కుటుంబాల వారితో ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీలో భారీగా చేరారు. టీడీపీతో పాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వారందరూ వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. **తోళ్ల షాపు కాలనీలో** గుత్తి ఆర్ఎస్‌లోని తోళ్ల షాపు కాలనీ(25వ వార్డు)లో సుమారు 70 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. టీడీపీ నాయకులు హరి, పవన్, వీరాంజనేయులు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో 70 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. చెట్నేపల్లిలో సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. చెట్నేపల్లికి చెందిన గరక మురళి, నారాయణ, భీమలింగ ఆధ్వర్యంలో 100 కుటుంబాలవారికి ఎమ్మెల్యే వీవీఆర్ కండువాలు కప్పారు. గుత్తిలోని ఖాజా డింబర్ డిపోలో సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి.

కార్పెంటర్లతో ఆత్మీయ సమావేశం

గుత్తిలోని ఖాజా డింబర్ డిపోలో శుక్రవారం రాత్రి కార్పెంటర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



తోళ్ల షాపుకాలనీలో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 70 కుటుంబాలు

ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పెంటర్ల సమస్యలు గతంలోనే పరిష్కరించామన్నారు. సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కోనా మురళీధర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్ , బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, గరక శ్రీనివాసులు, భీమలింగ, నాగమణి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- ఇంటింటా ప్రచారంలో యువనేత ప్రణయ్‌రెడ్డి



సాయిబాబా గుడివద్ద ప్రచారం చేస్తున్న ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: త్వరలో జరగబోవు ఎన్నికల్లో విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని సాయిబాబా కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. యువనేత ప్రణయ్‌కు పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, యువజన విభాగం కన్వీనర్ సింగాడి ధన, జేసీబీ రామకృష్ణ, ఆరె రాజశేఖర్, కురుబ తిమ్మప్ప, మనోహర్, శర్మాస్, జోగిహనమంతు, జోగి భీమా, రామిరెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, నాయకులు గోవిందు, ఓబన్న, ఆసీఫ్, జాకీర్, దాదు, వడ్లసలీం, పామిడిసలీం, పామిడి నిజాంలు పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు విశ్వేశ్వరరెడ్డిని గెలిపించండి

కూడేరు: సొంతూరికి రోడ్డు వేయించుకోలేని చేతగాని దద్దమ్మ పయ్యావుల కేశవ్ అని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేసే విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ రెడ్డి కోరారు. శుక్రవారం ప్రణయ్ రెడ్డి అంతరగంగ, ఇప్పేరు, పి. నాగిరెడ్డి పల్లి, కలగళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇప్పేరు చెరువుకు నీటి విడుదలకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. కూడేరు నుంచి అంతరగంగ, కలగళ్ల మీదుగా మరుట్ల వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.6.4కోట్లు నిధులు మంజూరయ్యేలా విశ్వేశ్వర రెడ్డి కృషి చేశారన్నారు. సర్పంచులు ఓబులేసు, సువర్ణమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేష్, ఓబుళమ్మ, ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ దేవ, పార్టీ నేతలు నల్లప రెడ్డి,తుప్పటి హరీష్, గిరిధర్ రెడ్డి, నరసింహులు, తిమ్మారెడ్డి, సుబ్బయ్య, పుల్లన్న, క్రిష్టప్ప, జితేంద్ర, భాస్కర్ రెడ్డి, రాచన్నగౌడ్, చితంబరం, ధనుంజయ్య, ఎర్రెప్ప, జయప్ప, శంకర్ రెడ్డి, దేవేంద్ర సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురం, పందికుంట, ఎస్ఎస్‌పీతండా, తట్రకల్లులో శనివారం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కూడేరు: మండలంలోని జల్లిపల్లిలో ఈ నెల 16న హోటల్‌లో గ్యాస్ లీకై చెలరేగిన మంటల్లో ప్రత్యూష అనే యువతి సజీవ దహనం అయిన విషయం విదితమే. యువతి తల్లి జ్యోతి గాయాలపాలై కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందింది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బొమ్మనహాళ్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి, శీర్పి, కోనాపురం, తగ్గపర్తి, బొమ్మనహాళ్‌లోని పలు కాలనీల్లో పోలీస్ కవాతు నిర్వహించారు.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం



పామిడిలో వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

పామిడి: వైఎస్సార్‌సీపీని గెలిపించి మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందామంటూ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన పట్టణంలోని ప్రముఖ వస్త్ర, వ్యాపారులు, ఇతరుల వ్యాపారుల ఇళ్లకు వెళ్లి మంతనాలు చేశారు. పామిడిలో మౌలిక వసతులైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, ఇంటిపన్నుల తగ్గింపు వంటి తదితర ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కృషి అమోఘమన్నారు. అన్నివర్గాల ప్రజలను కలుపుకొని పామిడి మండలాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసిన వైవీఆర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ ఆయన వ్యాపారులను కోరారు. నియోజకవర్గంలో అలజడి సృష్టించి వసూళ్ల పర్వానికి తెరలేపే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంను వ్యాపారులు నమ్మేస్థితిలో లేరన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఎమ్మెల్సీ అభ్యర్థించారు. పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, బీసీ విభాగం డైరెక్టర్ దత్తు, నాయకులు జీ రాజశేఖర్‌రావు, జగని రవి, శ్రీనివాస రావు, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, ఓబులేసు, ముకుందా, మాబు తదితరులు పాల్గొన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడింది పయ్యావుల అనుచరులే



ఘటనపై మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొమ్మనహాళ్: మండలంలోని కాలువపల్లిలో శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులను చూసి టీడీపీ నాయకులు ఈలలు, కేకలు వేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని సర్పంచ్ పెద్దన్న, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు బండారు మోహన్ అన్నారు. అనుకూల మీడియాలో వైఎస్సార్‌సీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని పయ్యావుల ప్రచారం చేసుకోవడం తగదన్నారు. కాలువపల్లి ఆది నుంచి వైఎస్సార్‌సీపీకి పట్టు ఉండే గ్రామం, ఇలాంటి గ్రామంలో కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. కాలువపల్లిలో టీడీపీ నాయకులు పయ్యావుల ప్రచారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టారాజ్యంగా టపాసులు పేల్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మోహన్ ఇంటి ముందు కావాలనే టీడీపీ నాయకులు టపాసులు పేల్చడంతో ఇంటిముందు వరి గడ్డివాముకు నిప్పుపడి రెండు ట్రాక్టర్ల గడ్డికి మంటలు వ్యాపించాయి. స్థానికులు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేశారని బాధితుడు తెలిపాడు. గ్రామాల్లో పయ్యావుల కేశవ్ ప్రచారంలో ఇలాంటి కవ్వింపు చర్యలతో లబ్ధి పొందాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సర్పంచ్ ఎండీ పెద్దన్న, వైస్సార్‌సీపీ నాయకులు గ్రామస్తులు వెంకటేశులు, మల్లారెడ్డి, తిమ్మన్న, చాంద్‌బాష, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, శివశంకర్, సిద్దయ్య తదితరులు పేర్కొన్నారు.


అనుమతి లేకుండా కుళాయి కనెక్షన్



టీడీపీ నాయకుడు పెద్దన్నను హెచ్చరిస్తున్న పోలీసులు

గుత్తి రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో టీడీపీ నాయకుడు పెద్దన్న తన ఇంటికి అక్రమంగా కుళాయి కనెక్షన్ తీసుకునేందుకు శుక్రవారం భారీ ఎత్తున గుంత తవ్వాడు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనుమతి లేకుండా జేసీబీ ద్వారా ఏకంగా 100 మీటర్లకు పైగా పైప్‌లైన్ కోసం గుంత తవ్వాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గురుమస్తాన్ అక్కడకు చేరుకుని పనులు ఆపేయాలని కోరాడు. టీడీపీ నాయకుడు సర్పంచ్‌ను నానా దుర్భాషలాడి కుళాయి కనెక్షన్ పనులు కొనసాగించాడు. సర్పంచ్ వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. హెడ్‌కానిస్టేబుల్ నీలకంఠారెడ్డి గ్రామానికి వెళ్లి అక్రమంగా కుళాయి వేసుకుంటున్న వ్యక్తిని తీవ్రంగా మందలించారు. ఎన్నికల సమయంలో అనవసరంగా గొడవలకు కారణమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ అధికారుల అనుమతి తీసుకుని కుళాయి కనెక్షన్ పొందాలని సూచించారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి



నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల ప్రతినిధులు

గుంతకల్లు: అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల పరిశీలన శుక్రవారం ముగిసింది. గుంతకల్లు నియోజకవర్గంలో మూడు నామినేషన్లు తిరస్కరించామని ఆర్వో శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అభ్యర్థుల ప్రతినిధులు సమక్షంలో చేశామన్నారు. మొత్తం 20 మంది అభ్యర్థులు 37 నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ప్రధాన పార్టీలైన వైఎస్సార్ సీపీ అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దౌల్తాపురం ప్రభాకర్, టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ నామినేషన్లను ఆమోదించామని ఆర్వో తెలిపారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ – షేక్ అబ్దుల్ మాలక్, జైభీమ్ పార్టీ – పి.రహిమ, సమాజ్ వాదీ పార్టీ –క్రిష్ణ, భారత చైతన్య పార్టీ– శశిభూషణ్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా బోయ గడ్డ అరుణ, రామాంజనేయులు, భారతి, మహబుబ్‌బాషా, ఆదినారాయణచౌదరి, అరుణ్‌కుమార్, పెద్ద ఆంజనేయులు, రొబన్ విక్టర్ హత్తిబెల్గమ్, బి.జయరాం నామినేషన్లను ఆమోదించారు. కాగా ముందు జాగ్రత్తగా ప్రధాన పార్టీల డమ్మీగా వేసిన బంధువులు, కుటుంబసభ్యుల నామినేషన్లు రిజెక్ట్ అయ్యాయి. అందులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి సతీమణి వై.శారద, టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్, ఆయన సోదరుడు నారాయణస్వామి నామినేషన్లను రిజెక్ట్ చేశారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందని ఆర్వో వివరించారు.

ఐదుగురి నామినేషన్ల తిరస్కరణ

ఉరవకొండ: నామినేషన్ల పరిశీలనలో భాగంగా 16 మంది అభ్యర్థుల నుంచి 36 నామినేషన్లు స్వీకరించామని, ఇందులో ఐదుగురి నామినేషన్లను తిరస్కరించినట్లు ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ తెలిపారు. మొత్తం 11 మంది నామినేషన్లు ఒకే అయ్యాయన్నారు. శుక్రవారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ఓ, జేసీ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలనలో భాగంగా సబ్‌స్ట్యూట్ నామినేషన్ల కింద వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి, పయ్యావుల శ్రీనివాసులు నామినేషన్ల తిరస్కరించామన్నారు. దీంతో పాటు మొలకబాల రామాంజనేయులు, సువర్ణ, కె.హనమంతరెడ్డి నామినేషన్లలో వివరాలు సరిగా లేని కారణంగా వాటిని తిరస్కరించామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 152 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామన్నారు. పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారిని 72 మందికి ఇంటి నుంచే ఓటు వేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఫాం–12 అందచేసిన వారికి ఉరవకొండ ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

పరామర్శ



నెట్టికంటయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: గ్యాస్ సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడిన బాధితులను శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. మండలంలోని పులగుట్టపల్లికి చెందిన రామాంజనేయులు ఇంట్లో గురువారం వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు కూలిపోవడంతోపాటు, నలుగురికి గాయాలైన విషయం విదితమే. ఎమ్మెల్యే వైవీఆర్ శుక్రవారం పట్టణంలోని లైఫ్ లైన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితులు ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

'ఎన్‌డీఏను చిత్తుగా ఓడించండి'

గుంతకల్లుటౌన్: ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ డివిజన్ కమిటీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మోదీ పదేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించారని మండిపడ్డారు. దేశంలో లౌకికవాద స్ఫూర్తిని దెబ్బతీసేలా హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్న బీజేపీతో టీడీపీ, జనసేన జతకట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇలాంటి పార్టీలను చిత్తుగా ఓడించాలన్నారు. పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రామాంజి, జిలాన్, సత్తార్, పీఓడబ్ల్యూ కార్యదర్శి ఆశాబీ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

గుత్తి రూరల్: మండలంలోని బసినేపల్లి తండా, బసినేపల్లి, ధర్మాపురం, యంగన్నపల్లి, ఊటకల్లు, బేతాపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు బసినేపల్లి తండా నుంచి ప్రచారం ప్రారంభం అవుతుందని తెలిపారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్ర వారం ఆయన డీఈ రఘు, ఏఈ సాయితో కలసి విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీకి రోజుకు 43 లక్షల లీటర్ల నీళ్లు అవసరముందన్నారు. ప్రస్తుతం రోజుకు 38 లక్షల లీటర్ల నీరు అందుబాటులో ఉందన్నారు. పామిడి పెన్నాలో ఆరు బోర్లు వేశామన్నారు. త్వరలోనే తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం సత్యసాయి నీటి పథకం నుంచి 20 లక్షల లీటర్లు, వైటీసీ పథకం నుంచి 10 లక్షల లీటర్లు, పవర్ బోర్స్ ద్వారా 5 లక్షల లీటర్లు, ట్యాంకర్స్ ద్వారా 3 లక్షల లీటర్ల చొప్పున మొత్తం 38 లక్షల లీటర్లు నీరు సరఫరా అవుతుందన్నారు. త్వరలోనే పూర్తి సామర్థ్యం మేరకు నీటిని సరఫరా చేయిస్తామన్నారు.

చెరకు తోట దగ్ధం

గుంతకల్లు రూరల్: అగ్ని ప్రమాదంలో ఎకరా చెరకు తోట పూర్తిగా కాలిపోయింది. వివరాలు.. గుంతకల్లు పట్టణానికి చెందిన రైతు నాగరాజు సత్యనారాయణ పేట శ్మశాన వాటిక సమీపంలో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని అందులో మూడు ఎకరాల్లో వరి, మరో రెండు ఎకరాల్లో చెరకు సాగు చేశాడు. శుక్రవారం చెరకు పంటకు నిప్పంటుకుని కాలిపోయింది. రూ.రెండు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

నేడు విద్యుత్ అంతరాయం

గుంతకల్లుటౌన్: పట్టణంలోని విద్యుత్ (132 ఈహెచ్‌టీ) సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా పట్టణంతో పాటు నాగసముద్రం, పాతకొత్తచెరువు, ఆదర్శనగర్, కసాపురం సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ రంగస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

కూడేరు: మండలంలోని అరవకూరులో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ సీతారాముల, లక్ష్మణ, ఆంజనేయ, ధ్వజ స్తంభ ప్రతిష్ట వైభవంగా జరిగింది. రామాలయ ఆవరణ అంతా జనంతో కిక్కిరిసింది. ప్రతిష్ట అనంతరం సీతారాముల, లక్ష్మణ, ధ్వజ స్తంభాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

గడ్డివాముల దగ్ధం

పామిడి: మండలంలోని కత్రిమల గ్రామంలో శుక్రవారం మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. రైతులు వెంకట్రామిరెడ్డి, పుల్లన్న, ప్రతాప్‌రెడ్డికి చెందిన మూడు గడ్డివాములను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో కాలి బూడిదయ్యాయి. రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. గుంతకల్లు నుంచి ఫైర్ ఇంజన్ వచ్చేలోపే వాములు కాలిపోయాయి. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి బాధిత రైతులను పరామర్శించారు. ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొమ్మనహాళ్: మండలంలోని బొమ్మనహాళ్ తండా, నక్కలపల్లి, శ్రీరంగాపురం, బూదివర్తి, గుండ్లపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ సుబ్బరాజు, ఈఓఆర్‌డీ మాధవరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 192, 181, 182, 183, 184 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ జగదీష్, బీఎల్‌ఓలు దేవేంద్ర, చంద్ర, రామ్‌మోహన్, హనుమంతరావు, వెన్నెల పాల్గొన్నారు.